అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల దురుసు ప్రవర్తన

- ప్రజాస్వామ్యంపై దాడి
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

రాష్ట్ర అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించాల్సిన విషయమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రజా ప్రతినిధుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనకు నిరసనగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రజాప్రతినిధులు వస్తే వారిని అడ్డుకుని తోపులాటకు దిగి అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం మంచిది కాదన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు, సునీత లక్ష్మారెడ్డి, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్ తదితర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన, తోపులాటలో కొందరికి గాయలవడం ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తుందన్నారు. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పట్ల పోలీసులు అనుచితంగా వ్యవహరించడం మరింత తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు ఉందని, ప్రజల తరఫున ప్రశ్నించే హక్కు ఉందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలదీసే హక్కు ఉందని ఆ హక్కులను పోలీసుల బలంతో అడ్డుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదన్నారు. అసెంబ్లీ ప్రజల సమస్యలను చర్చించే పవిత్రమైన వేదికని, అక్కడికి వచ్చే ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం అంటే ప్రజల గొంతును అడ్డుకోవడమేన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ప్రశ్నిస్తున్నందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఇలాంటి చర్యలకు పాల్పడుతూ ప్రజల తరఫున ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం, నిరసన తెలిపితే పోలీసులతో అణచివేయడం సరికాదన్నారు.

ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు

తీసుకుని ప్రజాప్రతినిధుల హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలపై పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపదన్నారు. పోలీసుల బెదిరింపులకు, అక్రమ నిర్బంధాలకు భయపడేది లేదున్నారు.

మంత్రి కి స్వాగతం పలికిన జిల్లా ఎస్పి

జగిత్యాల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

ధర్మపురి శ్రీలక్ష్మీ నర్సింహస్వామి క్షేత్రంలో ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించిన భూమిపూజ కార్యక్రమానికి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు

గణేష్ ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు

- మండపాలు, నిమజ్జన మార్గాలపై ముందస్తు ప్రణాళిక.. సోషల్ మీడియాపై నిఘా
- డీజీపీ సీవీ ఆనంద్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 08 (వుదయం ప్రతినిధి) :

ఈ నెల 14 నుంచి ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ఠ భద్రతా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీసు అధికారులను ఆదేశించారు. ఉత్సవాల భద్రతపై సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తదితరులు పాల్గొన్నారు. గణేష్ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను ముందుగానే గుర్తించి పూర్తి వివరాలు సేకరించాలని డీజీపీ సూచించారు. గతంలో సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, సున్నితమైన, వివాదాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విగ్రహాల విక్రయ కేంద్రాల వద్ద బందోబస్తు కల్పించాలని, డీజేలు, బాణసంచా వినియోగంపై నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.ఉత్సవ నిర్వాహకులు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూడాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జియోట్యాగింగ్ చేయాలని ఆదేశించారు.

నిమజ్జన మార్గాలపై ప్రత్యేక దృష్టి..

గణేష్ నిమజ్జన ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి గుంతలు, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు, చెట్లు, వంతెనలు, ఫ్లైఓవర్లు తదితర సమస్యలను గుర్తించాలని డీజీపీ తెలిపారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, లైటింగ్, సీసీ కెమెరాలు, ఈతగాళ్లను అందుబాటులో ఉంచేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో చెక్‌పోస్టులు, పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించాలని, సమస్యాత్మక వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలపై స్టేషన్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారంపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐ మధుకర్, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

హామీల అమలుపై గళమెత్తిన బీఆర్ఎస్

కేటీఆర్, ఎమ్మెల్యేల అరెస్టుకు వేములవాడలో నిరసన

వేములవాడ సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి) :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ వేములవాడ బీఆర్ఎస్ నాయకులు సోమవారం ప్రజా వాణిలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు,నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించినట్లు నాయకులు తెలిపారు,రైతులు ఎదుర్కొంటున్న 22–ఏ భూముల సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు కోరారు, ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కేటీఆర్, ఎమ్మెల్యేల అరెస్టుపై నిరసన..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వేములవాడలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు,పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో సోమవారం నిరసన నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు, ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలను అమలు చేయడంతోపాటు 22–ఏ భూముల సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడిసిసి బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు,సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కంచె, హెచ్చరిక బోర్డు తొలగించి ట్రాక్టర్‌తో దున్ని ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటారని ఆరోపణ

పెద్దపల్లి,సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి

శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని ఆరోపిస్తూ పందిల్ల మాజీ ఉపసర్పంచ్ దాసరి రమేష్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కంచె, హెచ్చరిక బోర్డును తొలగించడంతో పాటు ట్రాక్టర్‌తో భూమిని దున్ని ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటినట్లు ఆయన ఆరోపించారు. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పందిల్ల రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 805/3లో 4 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని గతంలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని, హద్దులు నిర్ణయించి కంచె, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే కౌంజు కుమారస్వామి అనే వ్యక్తి తిరిగి ఆ భూమిలోకి ప్రవేశించి సాగు చేస్తున్నట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూమిలో రెండు ఇళ్లను నిర్మించి వాటిని ఇతరులకు అద్దెకు ఇస్తున్నారని, ఆయా నిర్మాణాలకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదని రమేష్ ఆరోపించారు. మిషన్ భగీరథ ప్రధాన తాగునీటి పైప్‌లైన్ నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ తీసుకున్నట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై గతంలో 2025 మే 26, ఆగస్టు 4 తేదీల్లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని రమేష్ తెలిపారు. తాజాగా 2026 సెప్టెంబర్ 4న రాత్రి సమయంలో ప్రభుత్వ భూమికి ఏర్పాటు చేసిన కంచెను తొలగించి, ట్రాక్టర్‌తో భూమిని దున్ని ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటినట్లు ఆరోపించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆక్రమణకు గురైనట్లు ఆరోపిస్తున్న భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం లేదా నర్సరీ ఏర్పాటుకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

పెద్దపల్లి సెప్టెంబరు 07 (వుదయం ప్రతినిధి)

ధర్మారం మండలం మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాలలో కొలుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు డా.సంతోష్ 526 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఇందులో 108 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. ఎన్నారై దామోదర్ యాదవ్ సహకారంతో 3 రోజుల్లో ఉచితంగా విద్యార్థులకు అద్దాలు పంపిణీ చేయనున్నట్లు డాక్టర్ సంతోష్ తెలిపారు. కంటి వైద్య శిబిరం నిర్వహణకు సహకరించిన ఎన్ఆఐ దామోదర్ యాదవ్ కు గురుకుల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ అరుణ, పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ సుంచు మల్లేశం పాల్గొన్నారు.

తాత మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

- సభాపతి గడ్డం ప్రసాద్ కి క్షమాపణ చెప్పాలి
- కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ

కోరుట్ల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

సోమవారం అసెంబ్లీ సాక్షిగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయతి నాగరాజ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సభాపతి గడ్డం ప్రసాద్ పై పదజాలం ఏదైతే ఉన్నదో అది సభాపతి స్థానాన్ని కించపరిచే విధంగా ఉన్నదని అలాగే బిఆర్ఎస్ పార్టీ నేతల వైఖరి మొదటి నుండి ఇదే విధంగా దళితుల పట్ల వ్యతిరేకత అలాగే అహంకార ధోరణి ఎప్పటికప్పుడు అవకాశం వచ్చినప్పుడల్లా బయటపడుతూనే ఉన్నదని అలాంటి దళిత వ్యతిరేక ధోరణి రాష్ట్రం ఏర్పడ్డ మొదట్లోనే కేసీఆర్ బట్టబయలు చేశారని అదేమిటంటే తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా దళితున్ని నియమిస్తామని చెప్పి అట్టి మాటను తీసి గట్టున పెట్టి దళితులు పరిపాలించడానికి అనర్హులు అన్న ఉద్దేశంతో తానే ముఖ్యమంత్రి పదవిని చేపట్టాడని అలాగే నేరెళ్లలో దళితులను విచక్షణ రహితంగా కొట్టడంతో ఇప్పటికే కొందరు ఆ దెబ్బల తీవ్రతను తట్టుకోలేక మరణించారు మిగిలిన వారు తమ రోజువారి కార్యక్రమాలను కూడా స్వతహాగా చేసుకోలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని ఈ సందర్భంగా వారు గుర్తుకు చేశారు అలాగే ఆయన మాట్లాడుతూ తాత మధు సభాపతి గడ్డం ప్రసాద్ పై చేసిన ఈ వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ బిఆర్ఎస్ దళిత వ్యతిరేక అహంకార ధోరణిలను విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

తిమ్మాపూర్ లో ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్ సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత కేసీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ రాజ్యాంగపరమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పరుషపదజాలంతో ధూషించడం అక్షేపణీయన్నారు. స్పీకర్ కు భేషరతుగా ఎమ్మెల్సీ మధు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులంటేనే గిట్టని కేసీఆర్, మధు లాంటి వారి అహంకారాన్ని తగ్గించాలంటే శిక్ష తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి, నుస్తులాపూర్, పోరండ్ల ప్యాక్స్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,పార్టీ నాయకులు గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి

రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొండలరావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేష్, తమ్మనవేణి రమేశ్, పొన్నాల సంపత్, రెడ్డిగాని రాజు, మంచాల అంజయ్య, సంపత్ రెడ్డి, శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, రజాక్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు కటుకం గణేష్ పదవికి రాజీనామా

కోరుట్ల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల గణేశ నవదుర్గ మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తూ గౌరవాధ్యక్షులు కట్ట నారాయణ కు రాజీనామా పత్రాన్ని అందజేశారు తన వ్యక్తిగత కారణాల వల్ల సంఘానికి సమయం కేటాయించ లేక పోతున్నందున గణేశ నవదుర్గ మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు కటుకం గణేష్ తెలిపారు గణేశ నవదుర్గ మండలి క్రీయాశీలక సభ్యునిగా కొనసాగుతానన్నారు గత మూడేళ్ల నుండి అన్ని విధాల సహకరించిన సంఘ క్రీయాశీలక సభ్యులకు కార్యవర్గ సభ్యులకు కటుకం గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు

ధర్మపురి కాళీమాత ఆలయంలో శ్రావణమాసం పూజలు

భక్తులకు అన్నదానం

ధర్మపురి సెప్టెంబర్7(వుదయం ప్రతినిధి):

శ్రావణ సోమవారం పురస్కరిం చుకుని శ్రీ కాళీమాత ఆలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు ఆల య పూజారి సంజీవ్ స్వామి తెలిపారు.శ్రావణ మాసం పుర స్కరించుకుని అమ్మవారికి అత్యంత ప్రీతి పాత్రమైన పూజ లను భక్తిశ్రద్ధలతో కనుల పండు వగా నిర్వహించామని తెలిపా రు.ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని, తీర్థప్రసా దాలు స్వీకరించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తు లందరికీ అన్నదాన కార్యక్రమ న్ని నిర్వహించినట్లు సంజీవ్ స్వామి తెలిపారు.

ధర్మపురిలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్‌లు గాజు భాస్కర్

ధర్మపురి,సెప్టెంబర్ 7(వుదయం ప్రతినిధి):

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క ధర్మపురి పర్యటన సందర్భంగా బీజేపీ పట్టణ అధ్య క్షులు గాజు భాస్కర్ సహా పలువురు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి నిర్బం ధించడాన్ని ఆ పార్టీ తీవ్రంగా ఖండించింది. ప్రజాస్వామ్యంలో ప్రశ్నిం చే హక్కును హరిస్తే సహిం చేది లేదని స్పష్టం చేశారు.సోమవారం ధర్మపురిలో నిర్వ హించిన విలేకరుల సమావే శంలో బీజేపీ నేతలు మాట్లాడుతూ ధర్మపురి అభివృద్ధి,గోదావరి పుష్క రాల ఏర్పాట్లపై కాం గ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి. కేవలం 8 నెలల వ్యవధిలో పనులు ఎలా పూర్తి చేస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలి. ధర్మపురిలో బస్సు డిపో, ఆర్డీవో సెంటర్, డివిజన్ సెంటర్ల ఏర్పాటు హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్లు రాక విద్యార్థులు ఇబ్బంది పడ్డారని, నేడు ఆ పార్టీ నేతలు రోడ్డెక్కడం హాస్యాస్పదమన్నా రు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో చేసిన అభివృద్ధిపై లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు.వచ్చే గోదావరి

పుష్క రాల భక్తుల సౌకర్యార్థం రహదారులు, తాగునీరు, వసతి, భద్రత వంటి మౌలిక వసతులపై ప్రభుత్వం స్పష్టమైన కార్యా చరణ ప్రకటించాలి.హిందువుల మనో భావాలకు భంగం కలిగిస్తే బీజేపీ చూ స్తూ ఊరుకోదని హెచ్చరించింది.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యద ర్శులు తిరుమందాస్ సత్యనా రాయ ణ,సంఘ మాధవ్,తోట శ్రీనివాస్, కలకోట రాజు, మండ లోజి సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఇంటికి ఆశీస్సులు.. కొత్త వ్యాపారానికి శుభారంభం

కేశనపల్లిలో గృహప్రవేశం,లక్స్ ఫ్యాషన్స్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ముత్తారం సెప్టెంబర్ 07(వుదయం ప్రతినిధి):

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గృహప్రవేశ మహోత్సవం, నూతన వ్యాపార సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామానికి చెందిన కల్వచేర్ల హైమావతి–జగన్ దంపతుల నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి హాజరైన ఆయన, కుటుంబ సభ్యులను అభినందిస్తూ కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.అనంతరం గడ్డం పుష్పలత–మారుతి దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన లక్స్ ఫ్యాషన్స్ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పుట్ట మధూకర్,వ్యాపార సంస్థ అభివృద్ధి చెందుతూ స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. స్వయం ఉపాధి రంగంలో యువత, మహిళలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు,అభిమానులు పాల్గొని గృహప్రవేశం నిర్వహించిన కుటుంబానికి, నూతన వ్యాపార సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ ఎంపీటిసి పప్పు స్వరూప చంద్రమౌళి,మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి,నాయకులు,నాంసాని సమ్మయ్య,గాధం శ్రీనివాస్,శేరు స్వామి,బత రాజు, నారెడ్ల రమేష్,జంగ వెంకట్ రెడ్డి,బొమ్మిడి మల్లేష్,రామగాళ్ల మధుకర్,తాడరి మల్లయ్య, భూపెల్లి మొగిలి,తిత్తుల శ్రీనివాస్,తాత బాలయ్య,కలవేన రమేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పిసిసిఎఫ్ వినయ్ కుమార్ ని కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

అటవీ శాఖ అత్యున్నత అధికారి పిసిసిఎఫ్ వినయ్ కుమార్ ని అయన కార్యాలయంలో కలిసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా పీసీసీఎఫ్ వినయ్ ఎస్ఈ ఇరిగేషన్ డిఎఫ్ఓ తో జూమ్ సమావేశంలో పాల్గొని అటవీ అనుమతుల పై చర్చించి మరల 10వ తేదీన మరొక సమావేశం నిర్వహిస్తామని అటవీ అనుమతుల పై స్క్రీనింగ్ కమిటి ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు రోల్లవాగు ప్రాజెక్ట్ కు అతిత్వరలో అటవీ అనుమతుల మంజూరు కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేను నిరంతరం కృషి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు షూస్ సాక్స్‌ల పంపిణీ...

కోరుట్ల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంక్షేమం విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు బ్యాగులు షూస్ సాక్స్ లను పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమంలో జిజేసి కథలాపూర్ ప్రిన్సిపాల్ గౌసూర్ రహమాన్ విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేశారు విద్యార్థులు విద్యపై మరింత శ్రద్ధ చూపించి క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడం ద్వారా వారి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించవచ్చని కళాశాల సిబ్బంది తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ!

పెద్దపల్లి సెప్టెంబరు 07 (వుదయం ప్రతినిధి)

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పెద్దపల్లి జోన్ పరిధిలోని పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ చేరుకున్న కమిషనర్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు, వాటి ప్రస్తుత స్థితిగతులు నిందితుల అరెస్టులు, పెండింగ్ లో ఉన్న కేసులు అవి పెండింగ్ లో ఉండటానికి గల కారణాలను ఎస్ఐ నరేష్ ను అడిగి తెలుసుక

కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వైఖరిపై బీఆర్ఎస్ నిరసన

ఎంపీడీఓ,మున్సిపల్ అధికా రులకు వినతిపత్రం

ధర్మపురి సెప్టెంబర్7(వుదయం ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయి నా ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ నాయ కులు తీవ్రంగా మండి పడ్డారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభు త్వ తీరును నిరసి స్తూ సోమవారం స్థానిక మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సంద ర్భంగా ప్రజా వాణి కార్య క్రమంలో భాగంగా ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపిడిఓ రవీందర్,మున్సిపల్ కమి షనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ వద్ద అక్రమ అరెస్టులపై రాస్తారోకో అనంతరం హైదరాబాద్‌లోని అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని, ము ఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల దురు సుగా ప్రవర్తిం చడాన్ని తీవ్రంగా ఖాండి స్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వ హించారు.ఈ సంద ర్భంగా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మె ల్యేలు ఉదయం 8.00 గంటలకే అసెంబ్లీలో ప్రజా సమ స్యలపై చర్చకు సిద్ధమైతే, ప్రభుత్వాన్ని నిలదీస్తారన్న భయంతోనే ఇలా అక్రమ అరె స్టులకు పాల్ప డ్డారని ఆయన ధ్వజమెత్తారు.ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపు తున్న మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవ హరించిన తీరు అత్యంత దుర్మార్గమని మండిప డ్డారు.ఈ కార్యక్రమంలో మండ ల కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్,పట్టణ కన్వీనర్ బండారి. రంజిత్,నాయకులు సంగి శేఖర్, చిలువేరి.శ్యామ్ సుందర్,పెరుమాం డ్ల.ఎల్ల గౌడ్,చిర్నెని.నర్సయ్య,బండా రి.అశోక్,చుక్క రవి,తరాల. కార్తీక్, అనంతుల లక్ష్మణ్, ఎస్కే ఆసిఫ్, బాకీ శేఖర్, జెట్టి రాజన్న, ఎండీ షమిమా, అక్కనపెల్లి సురేందర్,కుక్కల గంగా రెడ్డి, ప్రభాకర్ రావు, కాశెట్టి విజయ్, కనుకుల స్వామి, బుక శ్రీనివాస్, చీపిరిశెట్టి రాజన్న, కాళ్ళ జగన్, దుర్గం రవీందర్, సుమన్,కళ్లెం రాజిరెడ్డి, మోలు గురి ప్రశాంత్, మూటపెల్లి లడ్డు, షేకెల్లి సాయి, నూనె సాయి, ఎండీ అర్బాజ్, మూటపెల్లి రాహుల్, సాక సాయి కమల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి.. అధికారుల నిర్లక్ష్యానికి వేదిక!

- **గైర్హాజరైన పలువురు శాఖల అధికారులు**
- **సమయపాలన లేక ప్రజల్లో అసంతృప్తి**

ముత్తారం సెప్టెంబర్ 07(వుదయం ప్రతినిధి):

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ముత్తారం మండలంలో అధికారుల నిర్లక్ష్యానికి వేదికగా మారింది. ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్ర మానికి పలువురు అధికారులు ఆలస్యంగా హాజరుకావడం, మరికొందరు పూర్తిగా గైర్హా జరవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమైంది.ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ అనేక శాఖల అధికారులు కార్యక్రమానికి దూరంగా ఉండడం చర్చనీయాంశమైంది. సమస్యల పరిష్కారం కోసం ఆశతో వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురుచూడాల్సి రావడంతో అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజావాణి వంటి ముఖ్యమైన కార్యక్ర మాలపైనా నిర్లక్ష్యం ప్రదర్శించడం, సమయ పాలన పాటించకపోవడం సరైన విధానం కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, ఇకపై అన్ని శాఖల అధి కారులు తప్పనిసరిగా హాజరై ప్రజల సమస్యలు వినేలా పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మంథని, సెప్టెంబర్ 7: వుదయం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగాల భర్తీ వంటి సంక్షేమ కార్యక్ర మాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు. మంథని అభివృద్ధికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన విమర్శ లను ఖండించిన నాయకులు, శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహిం చబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొడ్నాల శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడుదుల వెంకన్న, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశి భూషణ్ కాచే మంథని సత్యం, మంథని రాకేష్, ఉప్పట్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, నూకల బాణయ్య, అజీమ్‌ఖాన్, దండవేన సంధ్య తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతి నిధులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ప్రజా ఫిర్యాదులను పరిశీలన

- **జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్**
- **బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

జగిత్యాల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా తేది 7 9 2026 జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికా రులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు

ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్...

ఆర్డిఓ వినతి పత్రాన్ని అందజేసిన బిఆర్ఎస్ నేతలు...

కోరుట్ల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 42 హామీలు ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరుతూ సోమవారం ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేసిన బీఆర్ఎస్ నేతలు ఈ సందర్భంగా పలురు నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 420 హామీలు ఆరు ప్రధాన గ్యారెంటీలు ప్రకటించి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చింది

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఆరు గారంటీలలో అనేక హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చడం ప్రభుత్వ బాధ్యత అని ముఖ్యంగా రైతులు మహిళలు యువత విద్యార్థులు నిరు ద్యోగులు పేదలు వృద్ధులు ఇతర అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన 420 హామీలు ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి పెండింగ్లో ఉన్న హామీలను వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు ఇట్టి విన తిపత్రాన్ని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపై అవసరమైన చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నట్లు బిఆర్ఎస్ నేతలు కోరారు.

గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- **దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**
- **టెండర్ల పేరుతో పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదు**
- **వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి, సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

గోదావరి పుష్కరాల సందర్భంగా టైర్–1లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు అమలయ్యేలా అవసరమైన కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతిపాదనలు, పరిపాలనా ప్రక్రియలకే పరిమితం కాకుండా వీలైనంత త్వరగా పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సోమవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావుతో కలిసి సంబంధిత జిల్లా కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల టైర్–1లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులన్నీ సకాలంలో అమలయ్యేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పనులు వీలైనంత త్వరగా గ్రౌండ్‌లో ప్రారంభమయ్యేలా అన్ని ముందస్తు చర్యలు పూర్తి చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన అన్ని భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వానికి వెంటనే పంపించి, వాటి ఆమోదం త్వరగా పొందేలా నిరంతరం ఫాలోఅప్ చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించాలని, పనులు ప్రారంభమైన వెంటనే అవసరమైన కార్మికులు, నిర్మాణ సామగ్రి, యంత్రాలు తదితర వనరులను ముందుగానే సమీకరించుకోవాలని సూచించారు. ప్రతి చిన్న అంశాన్ని కూడా సూక్ష్మస్థాయిలో పర్యవేక్షిస్తూ, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడమే ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని స్పష్టం చేశారు.

టెండర్లకు కాంట్రాక్టర్లు స్పందించేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ఇంజినీరింగ్ అధికారులతో నిరంతరం సంప్రదిస్తూ, అవసరమైన సందర్భాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులతో సమన్వయం చేసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పేరుతో పనులు ఆలస్యం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాల పనుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలను వెంటనే ప్రభుత్వానికి పంపించాలని కమిషనర్ ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

భూసేకరణ, టెండర్లు, ఇతర అనుమతుల ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి శాఖల వారీగా చేపట్టాల్సిన పనులను సమన్వయం చేస్తూ, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు.

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా, రాస్తారోకోకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి సంఘీభావం

పెద్దపల్లి, సెప్టెంబర్ 7 (వుదయం ప్రతినిధి)

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా, రాస్తారోకో కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతా రెడ్డిలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో క్షేత్ర స్థాయిలో కీలకంగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరి కాదన్నారు. తక్కువ పారితోషికంతో, అనేక రకాల బాధ్యతలు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లపై అదనపు పనిభారం, టార్గెట్లు మోపడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఆశా వర్కర్లపై విధిస్తున్న టార్గెట్లను ఎత్తివేయాలని, ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఆశా వర్కర్లను BLO విధుల నుంచి తొలగించాలని, ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, ఆశా వర్కర్లకు హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవప్రదమైన వేతనం, మెరుగైన పని పరిస్థితులు, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్ల డిమాండ్లు న్యాయమైనవేనని, ప్రభుత్వం వారి సమస్యలను సానుభూతితో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. మహిళా కార్మికులపై అదనపు పనిభారం మోపకుండా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ప్రభుత్వం స్పందించే వరకు వారి తరఫున ప్రజా ఉద్యమానికి అండగా నిలుస్తామని దాసరి మనోహర్ రెడ్డి, దాసరి మమతారెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటికి తొలి అడుగు

లబ్ధిదారురాలి ఇంటి నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ భూమిపూజ

వేములవాడ, సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి) :

పట్టణంలోని 15వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సోమవారం భూమిపూజ చేశారు,వార్డుకు చెందిన పిట్టల లక్ష్మి ఇందిరమ్మ ఇంటి కోసం లబ్ధిదారుగా ఎంపిక కావడంతో నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ సొంత స్థలం ఉన్నప్పటికీ ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో సొంతింటి కల సాకారం అవుతుందని అన్నారు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు అందుతున్నాయని తెలిపారు ఇప్పటికే తొలి విడతలో మంజూరైన ఇళ్లలో పలు నిర్మాణాలు పూర్తయ్యాయని, కొందరు లబ్ధిదారులు గృహప్రవేశాలు కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. కొత్తగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని వినియోగించుకుని నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

ముత్తారం సెప్టెంబర్ 07(వుదయం ప్రతినిధి):

ఇటీవల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు రాపల్లి అశోక్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అశోక్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బొల్నేని బుచ్చంరావు,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్,మాజీ సర్పంచ్‌లు తూటి రజిత రఫీ,తాటిపాముల వకుళారాణి శంకర్,కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపల్లి సురేందర్,వార్డు సభ్యులు మేదరి శేఖర్,కుక్కల చంద్రమౌళి,మల్యాల లక్ష్మీ దేవేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్,కె.వి.చారి,గుడి కొండల్ రెడ్డి,నూనేటి కృష్ణ,అల్లం దేవేందర్ రెడ్డి,భేద సంపత్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన నలుగురు ఏఎస్ఐ లకు ఎస్పీ శుభాకాంక్షలు

జగిత్యాల సెప్టెంబర్ 07 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన మల్లారెడ్డి మునియ్య ఎండి నసీర్ ఖాన్ మహమ్మద్ ఇలియాస్ అహ్మద్ లు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన నలుగురు పోలీస్ సిబ్బందికి ఏఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాలను అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాకుండా బాధ్యతలు కూడా మరింత పెరగడానికి సూచిక అని అన్నారు పెరిగిన బాధ్యతలను క్రమశిక్షణ నిజాయితీ అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం గౌరవం మరింత పెరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

డిజిటల్ క్రాప్ సర్వేలో పంట వివరాలు నమోదు చేయించుకోండి

రైతులకు మండల వ్యవసాయ అధికారి అనూష సూచన

ముత్తారం సెప్టెంబర్ 07(వుదయం ప్రతినిధి):

వానాకాలం సీజన్‌లో వరి,పత్తి, మొక్కజొన్న తదితర పంటలు సాగు చేస్తున్న రైతులు తమ పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వేలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అనూష సూచించారు. గ్రామాల్లో పంటల సాగు వివరాలను నమోదు చేస్తున్న వాలంటీర్లు (సర్వేయర్లు) వద్ద రైతులు తాము సాగు చేసిన పంట రకం, విస్తీర్ణం తదితర వివరాలను కచ్చితంగా నమోదు చేయించుకోవాలని తెలిపారు.ప్రత్యేకంగా వరి పంట సాగు చేస్తున్న రైతులు తాము సాగు చేసిన వరి రకానికి సంబంధించిన వివరాలను సరిగా నమోదు చేయించుకోకపోతే ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.500 బోనస్ పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.అందువల్ల రైతులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పంట వివరాలను ధ్రువీకరించుకోవాలని సూచించారు.అదేవిధంగా పత్తి, మొక్కజొన్న పంటల సాగు వివరాలు కూడా డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేయించుకోవాలని, భవిష్యత్‌లో ప్రభుత్వం అందించే పథకాలు, ప్రోత్సాహకాలు,సబ్సిడీలు పొందేందుకు ఈ వివరాలు కీలకంగా ఉంటాయని మండల వ్యవసాయ అధికారి అనూష పేర్కొన్నారు.

ఎన్ఎమ్ఎమ్ఎస్ లక్ష్యంగా విద్యార్థులకు దిశానిర్దేశం..

ముత్తారం సెప్టెంబర్వి 07(వుదయం ప్రతినిధి)

విద్యార్థులు అధిక సంఖ్యలో NMMS పరీక్షలో అర్హత సాధించేలా యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో టీజీఎంఎస్ దర్యాపూర్ పాఠశాలలో NMMS పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వాలంటీర్లు విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పరీక్ష ప్రాధాన్యం, సన్నద్ధత పద్ధతులు, సమయ నిర్వహణ, అధ్యయన వ్యూహాలపై అవగాహన కల్పించారు.అలాగే ఉన్నత విద్య, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై వివరించి విద్యార్థులను లక్ష్యసాధన దిశగా ప్రోత్సహించారు. ప్రణాళికాబద్ధమైన చదువు, నిరంతర సాధనతోనే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతూ NMMS సాధనకు సహకరిస్తున్న యూత్ ఫర్ సేవా సంస్థ సేవలు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డా. సంతోష్ కుమార్ కేసరి పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

పెద్దపల్లి, సెప్టెంబర్-07 (వుదయం ప్రతినిధి)

ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్,నోటీసుల జారీ, నిర్వహించిన విచారణలు, డేటా నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని జిల్లాల వారీగ